

రైతులకు ఉపయోగకరమైన పనులు చేపట్టాలి

ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 23 ఆగస్టు 2025 పేజీలు : 10

# ఆన్లైన్ బెట్టింగ్ ముఠాను పట్టుకున్న పోలీసులు

కోటిన్నర విలువ గల ఆస్తులు

బంగారం పలు సెల్ఫోన్లో స్వాధీనం

ఎనిమిది మంది అరెస్ట్ రిమాండ్

ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల వెల్లడి



వార్త 2లో

## పనుల జాతరలో పాత పనులే

# కొత్తగా ప్రారంభం

ఇస్పూర్ లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22, (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారం భించిన పనుల జాతరలో పా త పనులే కొత్తగా ప్రారంభిస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పనుల జాతరలో భాగంగా నెరడిగొం డ మండలంలోని ఇస్పూర్ గ్రా మంలో నిర్వహించిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మా ణానికి, క్యాటిల్ షెడ్ నిర్మాణా నికి శు క్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమి పూ జ చేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ కి గ్రామ స్తులు ఘణంగాసన్మానించారు. అనంతరం కార్మికులు 100 రో జుల పని పూర్తి చేసుకున్న సం దర్భంగా వారిని ఎమ్మెల్యే స న్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మా ట్లాడుతూ ఉమ్మడి వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేదని దీనిని కేసీఆర్ ప్రత్యే క గ్రామ పంచాయతీగా చేశార ని అన్నారు. పనుల జాతరలో...మిగతా 2లో

# రైతులూ అధైర్యపడవద్దు

సమగ్రంగా పంట నష్టం ప్రభు త్వానికి నివేదిస్తాం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

తలమడుగులో వరద ప్రాంతా ల విస్తృత పర్యటన





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22, (ప్రజా జ్యోతి)**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులు ఎవరు కూడా ధైర్య పడవద్దని ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించి నష్టపరిహా రానికి నివేదిస్తామని ఆదిలాబా ద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్ప ష్టం చేశారు. శుక్రవారం అదిలా బాద్ జిల్లా తల మడుగు మం డలంలోని ఉండం గ్రామంలో మెడికల్ క్యాంప్, కొత్తూరు వర ద ముంపు ప్రదేశంలో పంట నష్ట పరిశీలన, తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం, గోదాములో ఉ న్న యూరియా స్టాక్ వివరా లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప నుల పరిశీలన, డొర్లి గ్రామం ...మిగతా 2లో

# ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం

8 లో..



# ఆన్లైన్ బెట్టింగ్ ముఠాను పట్టుకున్న పోలీసులు

**కోటిన్నర విలువ గల ఆస్తులు**

**బంగారం పలు సెల్ఫోన్లో స్వాధీనం**

**ఎనిమిది మంది అరెస్ట్ రిమాండ్**

**ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల వెల్లడి**

**ఖానాపూర్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**



గత సంవత్సరం నరకాలంగా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను పట్టుకొని కోటిన్నర విలువగల ఆస్తులతో పాటు పలు సెల్ ఫోన్లు బంగారం స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు నిర్మల్ జిల్లాలోని బైంసా కేంద్రంగా ఈ బెట్టింగ్ మూట ఆన్లైన్లో కోట్లాది రూపాయల బెట్టింగ్ ఆటల్లో పెట్టించి వాళ్ల బ్యాంక్ ఖాతాలు ఇంటర్నెట్ బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్ అన్ని వాళ్ళ ఆధీనంలో పెట్టుకొని ఘరానా మోసానికి పాల్పడ్డారు అన్నారు లక్షల్లో బెట్టింగ్ చేయించి కోట్లలో లాభాలు గడిస్తామని తెలిపి వేలాది రూపాయలు చెల్లిస్తూ మోసం చేస్తున్న దరిమిలా బాధితులు పోలీసులను ఆశ్రయించారని అన్నారు ఈ మేరకు బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో బైంసా ఇన్స్పెక్టర్ గోపీనాథ్ ఇతర పోలీస్ సిబ్బంది టీం గా ఏర్పడి గురువారం రాత్రి ముఠాపై దాడి చేసి శుక్రవారం ఛేదించి పలువురిని అరెస్టు చేశారు ఇందులో ఎ వన్ గా సయ్యద్ అజాం వైయస్సార్ నగర్ బైంసా పులివెల్లి మణికంఠ నిర్మల్ చలమంతుల శివ చారి నిర్మల్ రెహమాన్ భైంసా లక్కాకుల నరేష్ కార్యంగం ప్రణయ్ కళ్యాణ్ వెంకటేష్ సయ్యద్ ఇర్ఫాన్లను అదుపులోకి తీసుకొని రిమాండ్ పంపినట్లు తెలిపారు ని%శీ%దుతుల వద్ద గల

8 ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకున్నారు కేసును చాకచక్యంగా ఛేదించిన ఏ ఎస్ పి అవినాష్ ఇన్స్పెక్టర్ గోపీనాథ్ కానిస్టేబుల్ జయవంతరావు ప్రమోద్ మాణిక్ రావు బాలాజీ క్రాంతి లను ఎస్పీ ప్రశంసించారు ఆన్లైన్ బెట్టింగ్ జూదం జూదం కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు విధిస్తామని ఎస్పీ హెచ్చరించారు

# రైతులూ అధైర్య పడవద్దు

(మొదటి పేజీ తరువాయి)

లోని శిధిలావస్థలో ఉన్న మం డల పరిషత్ ప్రాథమిక పాఠశా లను కలేక్టర్ సందర్శించారు.జి ల్లాలోని వరద ప్రభావిత ప్రాం తాలను శుక్రవారం జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా విస్తృతంగా పర్య టించారు. తలమడుగు మండ లంలోని వివిధ గ్రామాలలో ఏ ర్పడిన పరిస్థితులను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఉండం గ్రామంలో ఏర్పాటు చే సిన మెడికల్ క్యాంప్ ను సంద ర్శించి అక్కడి వైద్య సేవల పై అధికారులతో చర్చించారు. అనంతరం కొత్తూరు గ్రామం లో వరద ముంపు ప్రాంతాల్లో పంట నష్టాన్ని పరిశీలించి రై తులతో మాట్లాడారు.అలాగే, తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం, గో దాములో ఉన్న యూరియా నిల్వలపై సమీక్ష నిర్వహించా రు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికా రులను అడిగి తెలుసుకున్నా రు.తరువాత, డొర్లి గ్రామంలోని శిధిలావస్థలో ఉన్న మండల ప రిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి



పర్రుషికించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఇటీవలే కురిసిన వర్షాల కు జిల్లాలో పంటలు, రహదా రులు, వంతెనలు దెబ్బతిన్నా యని, ఈ క్రమంలో తలమడు గు మండలంలో పంటలు, లో లైన్ ఏరియాలు, రహదారులు దెబ్బతిన్న వివరాలను సంబం ధిత అధికారులు సర్వే నిర్వహి స్తున్నారని, ప్రత్యామ్నాయ, శాశ్వత పరిష్కార సర్వే నిర్వ హించి నివేదికలను ప్రభుత్వా నికి సమర్పించడం జరుగుతుం దని అన్నారు. వర్షాల అనంత రం వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు



చేయడం జరిగిందని, ఈ క్యాంపులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, క్యాంపులు ని ర్వహించే చోటకు వెళ్లి పరీక్ష లు చేసుకోవాలనీ ఆన్నారు.

అలాగే గ్రామ ప్రజలు ఇంటిని, ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలువ కుండా చూడాలని, దోమలు, ఈగలు వాలకుండా పరిశుభ్రం గా ఇంటిని ఉంచుకొని ఆరో గ్యాన్ని సంరక్షించుకోవాలనీ హితవు పలికారు. ఈ పర్యట నలో కలెక్టర్ వెంట తహశీల్దార్ రాజ్ మోహన్, డిఏ ఓ శ్రీధర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.




# రైతులకు ఉపయోగకరమైన పనులు చేపట్టాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 22 ,( ప్రజాజ్యోతి ).**

జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద రైతులకు, కూలీలకు ఉపయోగకరమైన పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్‌లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పనుల్లో రైతులకు ఉపయోగపడే గొర్రెలు, పశువుల పాకలు, పౌల్ట్రీ, పొలంబాటలు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలకు ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం వచ్చేటట్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఎంపీడీవో గజానన్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పనుల జాతరలో పాత పనులే కొత్తగా ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి

పాత పనుల ప్రారంభోత్సవాలే ఉన్నాయని, కొత్త పనులు మంజూరు చేసి కార్యక్రమం పెడితే బాగుండేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పం చాయతీ రాజ్ ఈఈ, ఆడిషిన ల్ పీడీ, డీఈ, ఏఈ, ఎంపిడి ఓ, తహశీల్దార్ నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, శివారెడ్డి, రమేష్, నానక్ సింగ్, రాజు, సవాయిరాం, అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, గులాబ్, భారత్ తదితరులు ఉన్నారు.



# అంగవైకల్యుల పెన్షన్లు రెట్టింపు చేసేంతవరకు పోరాడుతాం

## సెప్టెంబర్ 9 మహా గర్జన విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వెల్లడి



**ఖానాపూర్ ఆగస్టు 22( ప్రజా జ్యోతి)**

హామీ ఇచ్చిన మేరకు అంగవైకల్యం గల వికలాంగులకు పెన్షన్లు రెట్టింపు చేసేంతవరకు పోరాడుతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాప కులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు శుక్రవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో నియోజకవర్గ స్థాయి అంగవైకల్య వికలాంగుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమైన వికలాంగుల డిమాండ్లను అధికార కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను పక్కనపెట్టి చోద్యం చూస్తుందని 15లు అధికారం అనుభవించిన టిఆర్ఎస్ నాయకులు ప్రజా సమస్యల మర్చి ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారని విమర్శించారు అధికారం చేజిక్కించుకునెందుకు హామీలు ఇచ్చి గద్దనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు అన్యాయం చేసిందనిఅన్నారు

ఈ మేరకు రాజధాని నగరంలో సెప్టెంబర్ 9న మహా గర్జన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఇందులో రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో అంగవైకల్యాలు వికలాంగులు పాల్గొని అధికార ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా విజయవంతం చేసే కోరికలు సాధించుకోవాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు స్థానిక ఖానాపూర్ పట్టణంలోని ఎఎంకె ఫంక్షన్ హాల్లో జరిగిన వికలాంగుల కార్యక్రమంలో నాయకులు మురళీకృష్ణ ప్రణీత్ రహీం సాజిద్ మగిడి లక్ష్మి ముస్తాక్ గంగన్న సాగర్ తోపాటు నియోజకవర్గంలో గల అంగవైకల్యాలు వికలాంగులు పాల్గొన్నారు

# ఖానాపూర్ లో ఉపాధి హామీ పనుల జాతర

## డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి



**ఖానాపూర్ ఆగస్టు 22( ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ మండలంలోని పలు గ్రామపంచాయతీ గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని పిడి డిఆర్డిఏ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా మండలంలోని సత్తనపల్లి దిలావర్పూర్ గోడల పంపు గోసంపల్లి పంచాయతీల్లో చేపట్టిన పలు పనులను ప్రారంభోత్సవాలు భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు గొర్ల మేకల పెంపకాల షెడ్లతోపాటు ఇంకుడు గుంతలు పాఠశాలల్లో వంటశాల తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా సిపిఓ జీవరత్నం ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు ఏపీఓ రమేష్ ఏపీ డి ఓస ప్రసాద్ తో పాటు ప్రీతి దివ్యశ్రీ సాయినాథ్ ఇర్ఫాన్ పంచాయతీ కార్యదర్శులు స్వరాజ్ ప్రశాంత్ గంగాధర్ శ్రీనివాస్ యాదవ్ సిబ్బంది కాగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు తదితరులు ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కరిపెరాజు గుమ్మల రమేష్ దాసరి కొండ మల్లయ్య లు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను కలిసిన ఎంపిడిఓ రత్నాకర్ రావు

**ఖానాపూర్ ఆగస్టు 22( ప్రజా జ్యోతి**

) ఖానాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావుకు ఇటీవల ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు అప్పగించిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పూలమాల బొకేకు బదులు నోటు పుస్తకాలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధ్యతాయుతంగా మండలంలో పనులు నిర్వహించుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పొలాల అమావాస్య పర్వదిన సంబరాల్లో పాల్గొన్న గజానంద్ నాయక్

**నార్నూర్ 22 ప్రజా జ్యోతి**



పశువులను పూజించే రైతుల పండుగ పొలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని నార్నూర్ మండల కేంద్రంలో జరిపూకున్న సంప్రదాయం సంబరాల్లో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు. పశువులకు లకుప్రత్యేక పూజలు చేశారు. అన్నదాత సుఖంగా ఉండాలని ప్రార్ధించారు. కార్యక్రమంలో ఫాక్స్ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మాజీ జెడ్పిటిసి రూపవతి జ్ఞానోబ పుష్కర్ బిరుజు లాల్, జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, మాజీ ఉపసర్పంచ్ చౌహన్ మహేందర్, చోహన్ యశ్వంత్ రావు,రాథోడ్ దత్తరాం, బాలాజీ జాదవ్, శేషరావ్, ఫకీర నాయక్, శివాజీ పటేల్, బాపూరావ్ ఆడే, చౌహాన్ బిక్కు చౌహన్ ప్రేమ్ సింగ్, పిశా చైర్మన్ సికిందర్, దిగాంబర్ ఆడే, పేదూర్ దీపక్, ప్రకాష్ చౌహాన్, గజానంద్ కోమ్మువార్, గోవింద్ బాలు కాంతారావు,బానోత్ శాంతారావు, సూర్ సింగ్, హరిచంద్ సయ్యద్ ఖాసింసత్తార్ హైమద్ ప్రకాష్, ఫిరోజ్ రాథోడ్ సుభాష్, దళిత రత్న అవార్డు గ్రహీత కొరల మహేందర్ సిఐ ప్రభాకర్ ఎస్సై అఖిల్ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా పొలాల పండుగ

**బోథ్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**



బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో శుక్రవారం పొలాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా తెల్లవారుజాము నుంచి ఎద్దులను శుభ్ర పరిచి, అనంతరం పలు రకాల అందమైన దుస్తులతో అలంకరించి భాజా భజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి హనుమాన్ దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తూ ఒక రకమైన కోలాహల వాతావరణంతో సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పండుగ ప్రత్యేకతను గూర్చి వివరించారు. ముఖ్యంగా గ్రామాలలో వ్యవసాయ పనికి సాధనాలుగా ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అలాగే శ్రమకు తగిన గౌరవంగా మన సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా పూజిస్తున్నట్లు పేర్కొన్నారు. మంచి మనసున్న మనిషిగా మూగజీవాల పట్ల ఆత్మీయత అభిమానాన్ని చాటుకోవడం అని తెలిపారు.

# దిగ్నూర్ గ్రామం లో ఘనంగా బసవన్నల పండుగ



**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 22**

బజార్ హత్నూర్ మండలం లో ని దిగ్నూర్ గ్రామం లో శుక్రవారం పొలాల అమావాస్య పండుగ ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో ముందుగా బసవన్నలకు సాంప్రదాయంగా పూజలు చేసి హనుమాన్ గుడి చుట్టూ ప్రదక్షిణాలు చెపించారు హార్భర హార్ మహాదేవ అనె శ్లోకాలు గ్రామం లో మారుమోగేయి ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు.రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# గోశాలలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు





## సాయి దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా గో ,వృషభ పూజలు

## గండిరామన్న దత్తసాయి ఆలయ గోశాలలో భక్తి శ్రద్ధలను చాటుకున్న సాయిభక్తులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు22 , ( ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ గండి రామన్న దత్త సాయి బాబా ఆలయంలో పొలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోశాలలో సాయి దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవులను ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీకృష్ణ భగవాన్ కు పూజలు జరిపారు అనంతరం పిండి పదార్థాలతో నైవేద్యాలు చేసి తినిపించారు. అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాతకు సాగులో తోడుండే మూగజీవాలను కొలిచే పొలాల అమావాస్యను గోశాలలో నిర్వహించినట్లు తెలిపారు. ముక్కోటి దేవతలు కొలువైన గోవులను ప్రతి ఒక్కరు పూజించాలని కోరారు. ఇందులో జైపాల్ రెడ్డి, ఉప్పుల నందు, పూదరి నరహరి, అజయ్ కుమార్, తుపాకుల శ్రీనివాస్, నారాయణరెడ్డి, గోవర్ధన్, సాతర్ల శ్రీనివాస్, రాజ్ మాస్టర్, శంకర్, ఆలయ పూజారులు ఆనంద్ రావు, గౌతమ్, నారాయణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలి

### మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్



లక్ష్మణ చాంద, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)

జాతీయ ఉపాధి హామీ పథకం లో చేపట్టే పనులు రైతులకు, కూలీలకు ఉపయోగకరంగా ఉండాలని నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పొట్ట పెల్లి(కే)గ్రామపంచాయతీలో నూతనంగ నిర్మించిన పశువుల కొట్టాన్ని ప్రారంభించారు. అలాగే వడ్యాల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రహరీ గోడతో పాటు సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులను స్థానిక ఎంపీడీవో రాధా రాథోడ్ ప్రారంభించారు. బాబా పూర్ లో శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, ఏపీవో దాసరి ప్రమీల, టి ఏ లు, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# సి ఓ ఆడే గణేష్ విజయవంతంగా పూర్తి చేసి సర్టిఫికెట్ అందుకున్నారు

నార్నూర్ 22 (ప్రజా జ్యోతి)



పి ఎ సి ఎస్ఆడే గణేష్ హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ మేనేజ్‌మెంట్ లో నిర్వహించిన ఎఫ్ పి ఓ శిక్షణా కార్యక్రమంను విజయవంతంగా పూర్తి చేసి సర్టిఫికెట్ పొందారు. ఈ శిక్షణలో ఎఫ్ పి ఓ బలోపేతం, ఆర్థిక నిర్వహణ, వ్యాపార ప్రణాళిక, పాలన, అగ్రి వాల్యూ చెయిన్ అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి ఓ ఆడే గణేష్ మాట్లాడుతూ"ఈ శిక్షణ ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మరింత బలోపేతం చేసి, రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా చూస్తామన్నారు జ్ఞానం, మార్గదర్శనం లభించింది. భవిష్యత్తులో ఈ నేర్చుకున్న అంశాలను అమలు చేస్తాను చేస్తాను పిఎసిఎస్ సిబ్బంది అభినందించారు.

# ఘనంగా పొలాల అమావాస్య

### సంబరాల పొలాల ఊరూరా వేడుకలు

### బసవన్నల పండుగకు పల్లెల్లో రైతన్నల సందడి

### సాంప్రదాయబద్ధంగా పూజలు

బజార్హత్నూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 22

అన్నదాతకు వ్యవసాయంలో తోడుండే మూగజీవులను కొలిచే పోలాల అమావాస్య శుక్రవారం జరుపుకున్నారు. ఈ పండుగ రోజున రైతులు తమ ఎద్దులకు స్నానం చేయించి. పూల దండలు. గజ్జలు. కొత్త కన్నాలతో. రంగు రంగుల వస్త్రాలు. కొమ్ములకు రంగులు రాసి బసవన్నలకు ముస్తబు చేసి ప్రత్యేక వంటకాలు చేసి నైవేద్యాలు సమర్పించి పూజించారు. అనంతరం ఎడ్లను డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగిస్తూ గ్రామ దేవాలయ చుట్టూ ప్రదక్షణలు చేయించి పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని దైవాన్ని వేడుకోమని రైతులు బసవన్నలను హనుమాన్ దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేయిస్తూ మొక్కులు చెల్లించారు.



# సమస్యల పరిష్కారానికి మార్గదర్శి

### -సమస్యను చెప్పామా పరిష్కారమే

### -ఆలకిస్తాడు ఆపద్బాంధవుడిగా మారుతాడు

### -తన సొంత నిధులతో సామాజిక సేవ

### -చట్ల ఉమేష్ అంటే సమస్యలకు సమాధానం

### -బోథ్ 13వ వార్డు కాలనీ ప్రజలు

బోథ్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)

బోథ్ పట్టణంలోని 13వ వార్డు సమీపంలో పిచ్చి మొక్కలు పెరిగి, చెత్త పేరుకుపోవడంతో దోమలు, పాములు, పందులకు ఆవాసంగా మారింది. దీంతో ఈ సమస్యను కాలనీవాసులు స్థానిక సామాజిక సేవకులు, సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన శుక్రవారం సొంత నిధులతో జెసిబి తో ముళ్ళ పొదలను తొలగించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా చేయించి చదును చేయించారు. కాలనీవాసుల సమస్య పరిష్కారం అవడంతో కాలనీవాసులు ఆయనకు శాలువా కప్పి సన్మానం చేశారు. గ్రామాభివృద్ధికి కృషి కృషి చేయడంతో పాటు సొంత నిధులతో గ్రామ సమస్యలను పరిష్కరిస్తున్నందు కుగాను ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నరసింహ దాస్, , గంగన్న, ప్రశాంత్, సంతోష్ , షేక్ అతీక్, సుశాంత్, షేక్ తోఫీక్, విష్ణు, మూర్తుజా, తదితరులు పాల్గొన్నారు.



# ఏఐసిసి నాయకులు మాణిక్యరావ్ ఠాక్రె ని కలిసిన జాదవ్ రామ్ కిషన్ నాయక్

ఖానాపూర్ ఆగస్టు 22( ప్రజా జ్యోతి ) ఏఐసీసీ నాయకులు తెలంగాణ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే జన్మదినం సందర్భంగా మహారాష్ట్రలో లో జరిగిన వేడుకల్లో ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు రిటైర్డ్ పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జాదవ్ రామ్ కిషన్ పాల్గొన్నారు యావత్మాల్లోని ఠాక్రే స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఆయనతోపాటు సీనియర్ నాయకులు దామెర కనకారావు మాడవి లక్ష్మి కాంత్ విజయ సాగర్ ఏర్కొండ తదితరులు పాల్గొన్నారు



# యువత తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

-సామాజిక సేవకులు చట్ల ఉమేష్

-నేవీలో ఉద్యోగం సాధించిన యువకుడికి ఘనంగా సన్మానం



బోథ్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)

బోథ్, యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని, తల్లిదండ్రులు కన్న కలలను ఆశయాలను నెరవేర్చాలని సామాజిక సేవకులు చట్ల ఉమేష్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం బోథ్ పట్టణంలోని సాయి నగర్ కు చెందిన కొప్పుల రాములు, కవిత దంపతుల కుమారుడు ప్రణీత్ శుక్రవారం నేవి లో ఉద్యోగం సాధించడంతో ఆయనకు చట్ల ఉమేష్ ఆధ్వర్యంలో గ్రామ యువజన సంఘాల సభ్యులు, యువకులు శాలువా కప్పి సన్మానం చేశారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘం సభ్యులు పూండ్రు రాకేష్ రెడ్డి, గొర్ల కమల్ యాదవ్, మంచికుంట సతీష్, ముత్యం శ్రీకాంత్, కిషోర్, సాయినగర్ కాలనీ యువకులు ప్రశాంత్ గౌడ్, మల్లేష్, రాథోడ్ సంతోష్, సుశాంత్, నితీష్ గౌడ్, నాయకులు మార్కెట్ డైరెక్టర్ అబ్రార్, ఆత్మ డైరెక్టర్ రహిమోద్దీన్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ లో ఆర్భాటంగా ప్రా రంభమైనపనుల జాతర

సిరికొండ, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి)

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియో జకవర్గాల్లో ప్రారంభం అయిన పనుల జాతరలో భాగంగా సిరి కొండ మండలంలో శుక్రవారం ఆర్భాటంగా పనుల జాతరను స్థానిక నేతలు ప్రారంభించా రు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ పనులు చేపడుతున్నారు. పాత పనుల కు ప్రారంభోత్సవాలు చేస్తూ కొ త్త పనులకు శ్రీకారం చుట్టారు. అభివృద్ధి పనులు గ్రామీణాభి వృద్ధి, ఉపాధి, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రా ష్ట్ర ప్రభుత్వం (ప్రజాపాలనా ప్రభుత్వం)చేపట్టిన 'పనుల జా తర 2025' కార్యక్రమం ప్రారం భం అయింది. సిరికొండ మండ ల కేంద్రంలోని గొర్బండ్ లక్ష్మన్ ఇటీవల నిర్మించిన పశువుల పాక ని అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు ఆర్భాటం గా ప్రారంభించారు. సిరికొండ లో గొర్ల మల్లేష్ ఇంటి వద్ద పశు వుల పాక, మేకల షెడ్డు కోసం భూమి పూజ చేశారు. సోన్ పె ల్లి గ్రామంలో పశువుల పాకను ప్రారంభించారు. గ్రామ ప్రజల కు, అధికారులుకు ఎల్లపుడు విపత్తుల సమయంలో ఏదైనా గ్రామ పంచాయతీ సమస్య ఉంటే తొందరగా అధికారుల కు చేరవేసి సమస్యని పరిష్కా రం చేసుకోవాలని, గ్రామ పారి శుద్ధ్య పనులు కూడా సకాలం లో చేపట్టిన యువ కారోబారిని రుద్రారపు ప్రవీణ్ ను సన్మానిం చి, కేజీవీబీ హాస్టల్ లో మొక్క లు నాటారు.ఈ పనుల జాతర ను సిరికొండ మండలంలో ఘ నంగా ప్రారంభించారు. సిరికొం డ ప్రత్యేక అధికారి, డిఎల్ పి వొ ఫణిందర్, ఎంపీడీఓ రవీం దర్, ఉపాధి హామీ అధికారి బీంరావ్, టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వ ర్, జీపీ సెక్రటరీ సూర్యప్రకాష్, కారోబారి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమా మ్, ఏ ఎంసి డైరెక్టర్ చౌవాన్ ప్రకాష్, నాయకులు కంచం ల క్ష్మన్, మైనారిటీ అధ్యక్షులు ఎండి రంజాన్, వీవో బొడ్డు దత్తు,పోయాం భారీక్ రావు, ముక్రం,గణేష్, కాల్వ దత్తు, ఆ మోల్, రైతులు, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



# టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో రాత్రుల్లో ఇసుక దందా

## రాత్రుల్లో అక్రమంగా ఇసుక ర వాణా చేస్తున్న 2 ట్రాక్టర్లు పట్టు కున్న టాస్క్ ఫోర్స్ అధికారు లు



ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22, (ప్రజా జ్యోతి)

టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో రాత్రుల్లో ఇసుక దందా కొనసా గు తోంది. ఇసుక వ్యాపారులు వారి రూటు మార్చుకొని అక్ర మ దందా రాత్రులకు మా ర్చా రు. దినమంతా అధికారులు అప్రమత్తం గా ఉంటారని భా వించి చీకట్లో చీకటి వ్యాపారం చేస్తున్నారు. అయినప్పటికీ అ టవీ అధికారులు చేరుకున్నా రు. స్థానిక అధికారులు నిద్రపో వడం తో టాస్క్ ఫోర్స్ అధికా రులు రంగంలోకి దిగారు. స్థాని క అధికారులకు చెప్పా పెట్ట కుండా నేరుగా రంగంలోకి దిగి అక్రమార్కుల ఆట కట్టించారు. గత రాత్రి సిరికొండ మండలం లోని రిమ్మ అటవీ ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తర లిస్తున్న 2 ట్రాక్టర్లను గస్తీ లో ఉ న్న ఆదిలాబాద్ ఫారెస్ట్ టాస్క్ ఫోర్స్ అధికారులు సిరికొండ సి బ్బంది కలిసి మాటు వేసి దా డులు నిర్వహించారు. రిమ్మ గ్రామ సమీప అటవీ ప్రాంతం లో రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ లను పట్టుకున్నారు. వాటిని జప్తు చేసి సిరికొండ కార్యాల యంకి తీసుకెళ్ళి నిందితుల పై చట్ట ప్రకారంగా కేసు నమోదు చేసినట్లు ఎఫ్ ఆర్ ఓ గంటల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇలా అక్రమంగా ఇసుక, కలప తర లించే వారి పై చట్ట పరంగా చ ర్యలు తీసుకోవడం జరుగు తుందని,వాహనాలు జప్తు చేసి కోర్టు ముందు హాజరు పరు స్తాం అని చెప్పారు. ఎఫ్ ఆర్ ఓ టాస్క్ ఫోర్స్ తో బీట్ అధికా రులు సజన్ లాల్ , శ్యాంసుంద ర్, భీంజీ, కలెందర్, ఆదే సం తోష్ లు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్య క్రమాలు మహిళలకు జీవన పా దులు చూపించాలి

## సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్







ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22, (ప్రజా జ్యోతి)

ఇందిరా మహిళా శక్తి కార్యక్ర మాలు అమలులో భాగంగా గ్రా మీణ ప్రాంతాలలో పేద, నిరు పేద మహిళలకు జీవనపాదు లు కల్పించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ కోరారు. గురువారం హైదరాబాదులోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మేనేజ్మెం ట్ హైదరాబాద్ కార్యాలయం లో ఈ కో టూరిజం ఒక్కరోజు వర్క్ షాప్ లో భాగంగా హైద రాబాద్ లోని ఐ హెచ్ ఎం హె చ్ తెలంగాణ రాష్ట్రంలోని 12 జిల్లాలోని నాన్ ఫామ్ డిపిఎం లకు, ఏపిఎంలకు, టూరిజం స్థ లాలు ఉన్న ఏపీఎంలకు నాన్ ఫామ్ సిఆర్పి లకు ఈకో టూరి జం లో స్థాపనలో కావునా నై పుణ్యం పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజ న్ మాట్లాడుతూ చాలా జిల్లా లలో కానీ అక్కడ సరియైన సౌకర్యాలు లేకపోవడం వల్ల ఎంతో ప్రకృతితో విలవల లా డుతున్న కొండలను జలపా తాలను ప్రసిద్ధి చెందిన దేవా లయాల స్థలాలను సందేశించ డానికి సరైన వెసులుబాటు లే కపోవడం వల్ల సందర్శన లేక పోతున్నారని అన్నారు. ప్రతి టూరిజం జలపాతం వద్ద ప్రసి ద్ధిగాంచిన దేవాలయాలలో ఉండే ప్రదేశాలలో మహిళలకు టూరిజం దగ్గర ఒంటెజ్లో ప్రోత్స హించాలని. అన్నారు. హోం స్టే జ్ పరిసర ప్రాంతాలను అలం కరంగా తీర్చిదిద్ది సందర్శకుల ను ఆకట్టుకునే విధంగా ప్రెస్టేజ్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న జనరేషన్ పాత సాంప్ర దాయ సంస్కృతి ని పూర్తిగా మర్చిపోయి మొబైల్ టీవీ ల తో నిమగ్నం అవుతున్నారని అన్నారు.పాత తరాలలో ఉన్న సంస్కృతి సాంప్రదాయాలను నేటి యువతీ యువకులకు ఈ తరం పై ఉందని అన్నారు. ప్రదే శాలలో ముందుకు వచ్చే మహి ళా సంఘాల సభ్యులకు మం చి నైపుణ్యము తో కూడిన శిక్షణ ఇచ్చి ఆర్థిక తోడ్పాటు అందించడానికి సిఐఎఫ్ బ్యాం కు నిధులు మంజూరు చేస్తామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో నాన్ ఫామ్ డైరెక్టర్ జాన్సన్, రిసోర్స్ పర్సన్స్ అర్చన, రాజేష్, నాగరాజు, రిసోర్స్ పర్సన్ గా వ్యవరించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో 12 జిల్లాల నుంచి వచ్చిన నాన్ ఫామ్ డిపిఎంలు ఏపీఎం లు టూరిజం ప్రాంతాల ఉన్న మం డలాల ఏపీఎం లు కార్యాల య ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ,

రెబ్బెన ఆగస్టు 22 ప్రజా జ్యోతి

రెబ్బెన మండల కేంద్రంలోని ఆయా గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఆశీర్వది ఎమ్మెల్యే కోవలక్ష్మి పంపిణీ చేసినారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా పేదింటి ఆడపిల్లల పిల్లలకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు భరోసా కల్పించింది ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 100 లక్షలతో పాటు తులం బంగారం అని ఎన్నికలలో మాయమాటలు చెప్పి ఇప్పటివరకు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసింది అన్నారు ఈ చెక్కులను ఎమ్మెల్యే కోవలక్ష్మి చేతుల మీద తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్సు కోలా సరస్వతి, రెబ్బెన మండల సింగిల్విండో చైర్మన్ కార్నాదం సంజీవ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్,తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధే కేంద్ర ప్ర భుత్వ ధ్యేయం

## ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22, (ప్రజా జ్యోతి)**

మారుమూల గ్రామీణ ప్రాంతా ల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని నిర్వహించిన ప నుల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఎ మ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడం, గ్రామీణ ప్రాం తాల అభివృద్ధికి అంకితభావం తో ప్రజలను భాగస్వామ్యం చే యడం ఈ కార్యక్రమం లక్ష్యం. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కూలీ కుటుంబాల జీవనోపా ధిని మెరుగుపరచడం, ఒక ఆ ర్థిక సంవత్సరంలో కనీసం100 రోజుల కూలీ పని దినాలను కల్పించడం ఉపాధి హామీ పథ కం ప్రధాన లక్ష్యమని తెలిపా రు. ముధోల్ మండల కేంద్రం లోని సాయినగర్ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 40 లక్షలతో నూతనంగా ని ర్మించిన సీసీ రోడ్, డ్రైన్ శంకు స్థాపన చేశారు. ముధోల్ నుం డి రువ్వి గ్రామానికి వెళ్లే రోడ్డు ప్రయాణికులకు, రైతులకు ర వాణా సౌకర్యార్థం 9 లక్షల ని ధులతో గ్రావెల్ రోడ్డు పనుల ప్రారంభించిన అనంతరం త హసిల్దార్ కార్యాలయం లో మూడు లక్షల నిధులతో పబ్లి క్ టాయిలెట్స్ భవన నిర్మాణా నికి భూమి పూజ నిర్వహించా రు. శివాజీ చౌక్ నుండి హెచ్ పీ పెట్రోల్ బాంక్ సుమారుగా 1.5 కి.మీ వరకు మరమ్మత్తుల ప నులను ప్రారంభించారు.

# మృతిచెందిన కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్

**జైపూర్: ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

మణుగూరులో జరిగిన దుర్ఘటనలో చెరువులో పడి మృతి చెందిన సింగరేణి కార్మికుడు సుంకరి శ్రీనివాస్ కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శుక్రవారం పరామర్శించారు. జైపూర్ మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసిన మంత్రి, వారితో ముచ్చటించి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను విని వారిని ధైర్యం చెప్పారు. ఇలాంటి విషాదాలు మరెవరికీ జరగకూడదు మీ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని భరోసా ఇచ్చారు.

### ఉద్యోగం కల్పిస్తాం

సింగరేణి అధికారులతో చర్చించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని, అలాగే స్థానికంగా ఉద్యోగం కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.



# అభివృద్ధికి పూర్తిగా దూరంలో ఉన్న గ్రామాలకు పథకాలుఅం దేలా చర్యలు ..జిల్లా కలెక్టర్ రాజర్షి షా







**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22 (ప్రజా జ్యోతి)**

అభివృద్ధికి పూర్తిగా వెనుకబడి ఉన్న ప్రాంతాలలో ప్రభుత్వ పథ కాలు అందించేందుకు చ ర్యలు తీసుకుంటామని ఆది లాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆది కర్మయోగి అభియాన్ రెస్పాన్సివ్ గవర్నె న్స్ ప్రోగ్రామ్ గిరిజన పరివర్తన కోసం వ్యక్తులు సంస్థలకు సా ధికారత కల్పించడం కోసం అ దికారులతో కలెక్టరేట్ సమావే శ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమా లు డిటిడబ్లువో అంబాజీ, నో డల్ అధికారి ఆధ్వర్యంలో ని ర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఇటీవలే స్టేట్ లో శిక్షణ పొందిన జిల్లా మాష్ట ర్ ట్రైనర్స్ గా పెసా కో ఆర్డినే టర్ ఆర్క వసంత్ రావ్, ఐటిడి ఏ పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, రవిందర్ రాథోడ్ మెడికల్ అండ్ హెల్త్, జాదవ్ గోవింద్ రావు డిఆర్ డి, సుజి త్ ఖాన్ విద్యాశాఖ, నర్సమ్మ అడిషనల్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ , ఆఫీసర్ , ఆడే అమర్ సింగ్ డిప్యూటి రేంజ్ అధికారి, సచిన్ కర్మన్ ఖర్ మిషన్ భగీ రథ అధికారులు వ్యవహరి స్తారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ జిల్లాలో 16 బ్లాకులలో 150 గ్రామాలను గుర్తించి 17 శాఖల ద్వారా పూరిస్ట్ పూర్ గ్రామాలలో పథకాలు అందేలా చర్యలు చేపడతారని తెలిపా రు. ఈ సందర్భంగా ఈ నెల వ చ్చే వారంలో ఐటిడిఏ లో మం డల్ లెవెల్, బ్లాక్ లెవెల్ కార్యక్ర మాలను నిర్వహించి శిక్షణ ఇ వ్వడం జరుగుతుందని అన్నా రు. ఈ కార్యక్రమాలకు ఏకల వ్య ఫౌండేషన్, సహాయ సహ కారాలు అందజేయడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్య క్రమాలు నిర్వహించి విలేజ్ డె వలప్మెంట్ యాక్షన్ ప్లాన్ అక్టో బర్ లోగా రెడీ చేయాలనీ అన్నారు."ఆది కర్మయోగి అభి యాన్" %-% గిరిజన సామాజిక మార్పు కోసం జాతీయ ఉద్య మం. భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన "ఆది కర్మయోగి అభియాన్" అనేది దేశంలోని గిరిజన వర్గాలను శక్తివంతం చేయడాన్ని లక్ష్యంగా చేసుకు న్న సమగ్ర జాతీయ ఉద్యమం. ఈ అభియాన్ ప్రధానంగా అట్ట డుగు స్థాయిలో నాయకత్వా న్ని పెంపొందించడం, సమాజం లో సమగ్ర పాలన వ్యవస్థను రూపొందించడం, మరియు సమాజంలో గిరిజనుల క్రియాశీల పాత్రను పటిష్టం చేయడం కోసం రూపొందించబడింది.

# సికిల్ సెల్ అనీమియా వ్యాదితో యువకుడు మృతి

**జైపూర్: ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

సికిల్ సెల్ అనీమియా వ్యాధితో జైపూర్ మండలానికి చెందిన యువకుడు మృతి చెందాడు, మండలంలోని రామారావు పేట గ్రామానికి చెందిన రవితేజ (21) వ్యాధితో మృతి చెందడం వారి కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది, హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం 11 గంటల 30 నిమిషాలకు తుది శ్వాస విడిచారు. వారిది నిరుపేద కుటుంబం అయినప్పటికీ వారి తల్లిదండ్రులు తన కుమారుడి కోసం పది లక్షల రూపాయలు హాస్పటల్లో ఖర్చు చేసిన తన కుమారుడు మరణించడంతో దిక్కుతోచని తీవ్ర విషాదంలోకి వెళ్లిపోయారు. రోధనలో ఉన్న కుటుంబీకులను ప్రభుత్వమే ఆదుకుని తోచిన సహాయాన్ని అందించాలని గ్రామస్తులు పేర్కొన్నారు.



# కార్మికులు పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా శాలరీ అకౌంట్ తో ఖాతా చేయించు కోవాలి

## డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు

**మంచిర్యాల, 22, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కార్మికులు పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా శాలరీ అకౌంట్ తో ఖాతా చేయించుకోవాలని డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు కోరారు. శుక్రవారం సింగరేణికి, పంజాబ్ నేషనల్ బ్యాంకు మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా, ఎస్టిపిపి లో కాంట్రాక్టు కార్మికులకు పంజాబ్ నేషనల్ బ్యాంకు శాలరీ ఖాతాలను ఇప్పించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు ఈ ఒప్పంద మన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు పంజాబ్ నేషనల్ బ్యాంకు అందిస్తున్న ప్రయోజనాలను అయన వివరించారు. కాంట్రాక్ట్ కార్మికుడు ప్రమాదంలో మరణించిన పక్షంలో 40 లక్షల బీమా, కాంట్రాక్ట్ కార్మికుడుకి ప్రమాదంలో పాక్షిక లేదా శాశ్వత వైకల్యం సంభవిస్తే 40 లక్షల బీమా సదుపాయాన్ని ఇస్తారని ,ఇది రూపే డెబిట్ కార్డు హెూల్డర్ ఇచ్చే భీమా కు అదనమని తెలిపారు . కాంట్రాక్ట్ కార్మికుడుకి విమాన ప్రమాదంలో చనిపోతే ఆ కుటుంబంలో 80 లక్షల బీమా పొందవచ్చని, బ్యాంకు లాకర్ ను వినియోగిస్తే 50 శాతం మాత్రమే చార్జీలు వర్తిస్తాయని, జీరో మినిమం బాలన్స్, డెబిట్ కార్డు చార్జీలు లేవు, ఇంటర్నెట్ చార్జీలు లేవన్నారు .కావున అందరు కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, జే. స్రవంతి పంజాబ్ నేషనల్ బ్యాంకు అధికారిణి, సిబ్బంది, ఎస్టిపిపి కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



# నూతనంగా చేపట్టే కార్యక్రమాలకు భూమి పూజ చేసిన మంత్రి

జైపూర్: ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)





నూతనంగా చేపట్టే కార్యక్రమాలకు రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శుక్రవారం భూమి పూజ చేశారు.జైపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సమీపంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మొక్కలు నాటి కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ భవనంతో పాటు పలు కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఆదర్శంగా పనులు చేసిన వారిని మంత్రి కలెక్టర్ కలిసి శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఆర్. ఓ. ప్లాంట్ల ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారని, ఉపాధ్యాయులు పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆర్టీసీ బస్సులు మంజూరు పెట్రోల్ బంకులు మంజూరు వంటి పనులు మహిళలకు కేటాయిస్తామని తెలిపారు, ప్రతి ఇంటికి త్రాగు నీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కార్యచరణ ప్రకారం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో పనుల జాతరలో భాగంగా 50 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాలను కలుపుతూ సి.సి. రోడ్లు, మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఉపాధి హామీ పథకం క్రింద అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి నిర్మాణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో భాగంగా జిల్లాలో 25 శాతం పనులు పూర్తి అయ్యాయని, లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించుకోవాలని, నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల మంజూరు వేగంగా జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హత కలిగిన లబ్ధిదారులు ఆందోళన పడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సత్యనారాయణ తాసిల్దార్ వనజ రెడ్డి ఎంపీ ఓ శ్రీపతిబాపు రావు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ విద్యాసాగర్,ఏసిపి వెంకటేశ్వర్లు,సీఐ వేణు చందర్,ఎస్సై శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఫయాజ్, కల్కి రమేష్ బోండ్ల తిరుపతి రాజు,ఆగిడి శివ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమైక్య స్థలాన్ని కాపాడాలని వినతి

జైపూర్: ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)



జైపూర్ మండల కేంద్రంలోని గ్రామ సమైక్య భూమిని రక్షించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిను సంఘ సభ్యులు కోరారు.శుక్రవారం మంత్రి వివేక్‌ను కలిసి తమ ఆధీనంలోని భూమిని గోదావరి ప్రాంతానికి చెందిన కొంతమంది ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మా భూమిని కాపాడటమే కాకుండా, సమైక్యానికి భవనం నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలి అని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు మాలతి, ఏపీఎం సంతోష్ కుమార్, సిసి దీపక్, జైపూర్ వివో అధ్యక్షురాలు మద్దుల సునీత, సభ్యురాలు శకుంతల సభ్యులు పాల్గొన్నారు.

# బొగ్గు కార్మికులకు పెరిగిన సెటిల్మెంట్- ఇన్-అలవెన్స్ ను సింగరేణిలో కూడా అమలు చేయాలి

## మందా నరసింహారావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి

మంచిర్యాల, 22, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

బొగ్గు కార్మికుల సెటిల్మెంట్- ఇన్-అలవెన్స్ పెరిగిందని, బొగ్గు కార్మికులకు పెరిగిన సెటిల్మెంట్- ఇన్-అలవెన్స్ లని సింగరేణిలో కూడా అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ప్రధాన కార్యదర్శి, వేజ్ వార్డ్ మెంబర్ మంద నరసింహా రావు తెలిపారు. 31, జూలై, 2025 న జరిగిన 481వ సమావేశంలో కోల్ ఇండియా లిమిటెడ్ ( సిఐఎల్ ) డైరెక్టర్ల బోర్డు సమవేశం లో సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్ పెంపుకు ఆమోదము తెలిపారని అన్నారు . ఈ మేరకు గని కార్మికుల సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్‌ను పెంచడానికి కోల్ ఇండియా లిమిటెడ్ ( సిఐఎల్) యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. నాన్-ఎగ్జిక్యూటివ్ కేడర్ ఉద్యోగులకు వారి పదవీ విరమణ సమయంలో చెల్లించాల్సిన సెటిల్మెంట్-ఇన్-అలవెన్స్ మొత్తాన్ని ఒక్కొక్కరికి ప్రస్తుతం ఉన్న 12 వేల నుంచి 20 వేలకు పెంచారని, ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రానున్నాయన్నారు. రిటైర్డ్ కార్మికులు క్వార్టర్ వేకెషన్ సర్టిఫికెట్ సమర్పించాలని, లోకల్ గా సెటిల్ అయ్యేవారికి ఇది వర్తిస్తుందని, 36 కిలోమీటర్లు దాటి సెటిల్ అయ్యేవారికి వారి బేసిక్ ని బట్టి వర్తిస్తుందన్నారు. కావున కోల్ ఇండియాలో అమలు చేయనున్నట్లు వెంటనే ఈ ఉత్తర్వులను సింగరేణిలోనూ అమలు చేయాలని మంద నరసింహారావు డిమాండ్ చేశారు.



# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

తాండూర్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)

తాండూర్ : మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం జాతర పనులు జాతర కార్యక్రమాన్ని అధికారులు నాయకులు నిర్వహించారు. మాదారం శ్రీ ఇంక్లైన్లో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం పనులకు అధికారులు భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా ఆయా గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ అనిల్ కుమార్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంరవీందర్ రెడ్డి, సిరంగి శంకర్, దామోదర్ రెడ్డి, రాజేశం, మోబిన్ తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు కొత్తపల్లి గ్రామ పంచాయతీలో పనుల జాతరలో భాగంగా శ్రీ పెరుగు బాల కృష్ణ గారి స్థలములో కాటిల్ షెడ్ నిర్మాణం కొరకు భూమిపూజా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి స్పెషల్ ఆఫీసర్ మరియు మండల పంచాయతీ అధికారి , పంచాయతీరాజ్ ఇంజనీర్ సాయి లత , పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ , టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ , మేట్ లింగమూర్తి , నాయకులు శ్రీ సిద్ధం అశోక్, వెంకటేష్ గౌడ్, కటికల మల్లేష్, ఆకుల వెంకటేష్, తాండూరి మొండయ్య మరియు ఇతర గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది,



# ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి ఎంఈఓ వెంకటేశ్వర స్వామి

కాసిపేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)

మండలంలోని ఎంపీపీ ఎస్ నాయకపుగూడ (ఎస్) ఎంపీపీ ఎస్ రొట్టెపల్లి ఎం పీ యుపిఎస్ పెద్దనపల్లి లో 2025బి26 విద్యా సంవత్సరానికి తాత్కాలిక పద్ధతిన ఈ విద్య సంవత్సరం చివరి వరకు పనిచేయడానికి ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని మండలం లో గల పాఠశాల లలో పనిచేయడానికి అర్హత కలిగిన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని కాసిపేట మండల ఎంఈఓ వెంకటేశ్వర స్వామి తెలిపారు ఇన్స్ట్రక్టర్ పోస్ట్కు ఇంటర్మీడియట్ పాసై ఉండాలని ఆయా పోస్ట్ కు ఏడవ తరగతి పాసై ఉండాలని అభ్యర్థులు దరఖాస్తులను ఎంపిక చేసిన పాఠశాలలోనే అందజేయాల్సి ఉంటుందని తెలిపారు ఎంపిక స్థానికత మెరిట్ ఆధారంగా చేయడం జరుగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు ఎంపిక చేసిన పాఠశాలలో ఈనెల 25 వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై రెండు సెట్ల జిరాక్స్ పత్రాలను జతచేయాలని సూచించారు

# వేధింపులకు గురిచేసిన వ్యక్తి అరెస్ట్..

మందమర్రి , ఆగస్టు 22(ప్రజాజ్యోతి):
మందమర్రి ఆన్ లైన్ మెయిల్స్ ద్వారా యువతిని వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ శశిధర్ రెడ్డి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణానికి చెందిన యువతి ప్రవేట్ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. యువతికి సామాజిక మాధ్యమాల్లో మెయిల్స్ ద్వారా నిత్యం అశ్లీల వీడియోలు చిత్రాలు పంపుతున్న గుర్తు తెలియని వ్యక్తి పై ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్స రాజశేఖర్ నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి హైదరాబాద్ కు చెందిన నిందితుడు నెల్లి నిఖిల్ ను గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకొని నాలుగు గోడల మధ్య ఉండి తమ ఏమి చేసిన చెల్లుతుందని భావిస్తూ నేరాలకు పాల్పడుతున్న వారిని గంటలు రోజుల వ్యవధిలో గుర్తించడం జరుగుతుందని హెచ్చరించారు.



# చిన్నా భిన్నమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను వెంటనే పునరుద్ధరించాలి

## మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మంచిర్యాల, 22, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలో ఇటీవల కురిసిన భారా వర్షాల కారణంగా చాలా ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ చిన్న భిన్నమైన వాటిని వెంటనే పునరుద్ధరించాలని కోరారు . డివిజన్ లలో ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మంచిర్యాల నగరపాలక కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె సత్యం ఆధ్వర్యంలో నాయకులు ఇటీవల కురిసిన అకాల వర్షంతో మంచిర్యాల నగరపాలక సంస్థలో చిన్నా భిన్నమైన హైటెక్ సిటీ, టూ టౌన్ హమాలివాడ, సూర్య నగర్ తిలక్ నగర్ జంక్షన్, చున్నం బట్టి వాడ 100 ఫీట్ల రోడ్డు వాడలలో పర్యటించారు. మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె సత్యం మాట్లాడుతూ, మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలో చిన్న భిన్నమైన అన్ని ప్రాంతాల్లోని రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ లను బాగు చేయాలని. మంచిర్యాల పట్టణాన్ని సుందరీకరణంగా మార్చాలన్నారు . రాబోయే వినాయక చవితి దృష్ట్యా పనులను తక్షణమే మొదలుపెట్టి రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థను, పారిశుద్ధ్య పనులను వెంటనే పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ ను కోరారు .ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు తోట తిరుపతి,ఎడ్ల శంకర్ , నాయకులు తాజుద్దీన్,ఎర్రం తిరుపతి, ఓడ్నాల రవీందర్,పడాల రవి,కర్రు శంకర్,వెంకట సాయి,మహమ్మద్ రఫీ,బల్లికొండ రమేష్,గిరుగులు గంగులు,పెంట ప్రదీప్, పెంట నవీన్,వారణాసి నమ్మయ్య,శేఖర్,మాసు శ్రావణ్, ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 22 ప్రజా జ్యోతి:**

రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి జిల్లాలోని కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో సి. సి. రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలించి కొల్లూరు గ్రామంలో పనుల జాతరలో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ చేశారు. సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కరకట్టలు నుంచి వరదలను నియంత్రించి, బ్యాక్ వాటర్ రాకుండా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే దెబ్బతిన్న పంట పొలాలను గుర్తించి సర్వే చేయాలని, ఒక ఎంక్వయిరీ కమిషన్ ఏర్పాటు చేసి విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో 20 లక్షల రూపాయల వ్యయంతో పంచాయితీ కార్యాలయాలు, 12 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మండలం సుందరశాల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 2 కోట్ల రూపాయలు మంజూరు చేసి డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర మౌలిక సదుపాయాలు



కల్పించి నాణ్యమైన విద్య అందించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఆర్. ఓ. ప్లాంట్ల ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారని, ఉపాధ్యాయులు పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. లంబడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు 8 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించడం జరిగిందని, 20 లక్షల రూపాయల నిధులతో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో సోలార్ హైమాస్ లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ప్రతి ఇంటికి త్రాగు నీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కార్యచరణ ప్రకారం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో పనుల జాతరలో భాగంగా 50 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాలను కలుపుతూ సి.సి. రోడ్లు, మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఉపాధి హామీ పథకం క్రింద అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి నిర్మాణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో భాగంగా జిల్లాలో 25 శాతం పనులు పూర్తి అయ్యాయని, లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించుకోవాలని, నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల మంజూరు వేగంగా జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హత కలిగిన లబ్ధిదారులు ఆందోళన పడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు అందించే వైద్య సేవలను 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం పెంచడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం జరిగిందని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. దాదాపు 10 సంవత్సరాల పాటు రేషన్ కార్డు లేకుండా ఎంతో మంది నిరుపేదలు ఇబ్బందులు పడ్డారని, ప్రభుత్వం జిల్లాలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు జారీ చేసి వారి సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా ద్వారా వానాకాలం పంట పెట్టుబడి సహాయాన్ని ముందుగానే రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జైపూర్ మండల కేంద్రంలో 3 లక్షల రూపాయల నిధులతో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేసి, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవరణలో మొక్కలు నాటారు. భీమారం మండల కేంద్రంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పొట్టకూటి కోసం చాయ్ పెట్టుకుంటే ఇలా అవుతుంది: ద్రోణి

ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు 22




పొట్టకూటి కోసమని, చాయ్ షాప్ పెట్టుకుని, బతుకుతున్న తనకి అధికారులు. సౌకర్యాలు కల్పించాలని, వాంకిడిలో చాయ్ షాప్ పెట్టుకుని జీవిస్తున్న చాయ్ వ్యాపారుడు ద్రోణి వాపోయారు.ఆయన మాట్లాడుతూ.. వర్షాలు వచ్చినప్పుడల్లా వర్షపువరద నీరంతా డ్రైనేజీలు లేక తన చాయ్ షాపులోకి వర్షపు వరద నీరంతా చేరుతున్నాయని, ఆరోపించాడు. దీంతో చాయ్ అమ్మకానికి,షాప్ లో ఉండేందుకు, ఇబ్బందులు.పడుతున్నానని, ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి వర్షపు వరద నీరు చాయ్ షాపులోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపువరదనీరు చేరకుండా సౌకర్యాలు కల్పించాలని కోరారు. పొట్టకూటి కోసమని ఏదో చిన్నగా చాయ్ షాపుని పెట్టుకుని బతుకు తున్నానని, వర్షపువరద నీరు చేరి చక్కెర, ఇతర నిత్యావసర సామగ్రి చేరిన వర్షపువరద నీరులో తడవడంతో పాడై పోతున్నాయన్నారు. అమ్మకానికి ఆటంకాలు ఎదురు అవుతున్నాయని, బతుకు బరువవుతుందని, కన్నీటి పర్యంతం అయ్యారు. చిన్నపాటి వ్యాపారులను అధికారులు చిన్నచూపు చూడకుండా దృష్టి సారించాలని, తెలిపారు.ఇలాగే వర్షపువరద నీరు షాపు లోకి చొరబడితే, తన కుటుంబం రోడ్డున పడి పోతుందని,అధికారులు స్పందించాలని,సమస్యపై విచారించి, సమస్యను తీర్చాలని అధికారులను వేడుకున్నారు.

# ఘనంగా మాజీ జడ్పిటిసి,టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జన్మదిన వేడుకలు



వాంకిడి,ఆగస్టు 22(ప్రజాజ్యోతి )

వాంకిడి మండల మాజీ జెడ్పిటిసి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు శుక్రవారం పార్టీ కార్యాలయం ముందు వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు కలిసి ఈ వేడుక లను నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మౌల్కర్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్,ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు జయంత్ కుమార్ ,ప్రెస్ క్లబ్ నాయకులు వెంకన్న, సీపీఐ సీనియర్ నాయకులు గోపీనాథ్ ఒంద్రె,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూషణం, జీవన్ ,రమేష్ ,టీఆర్ఎస్ నాయకులు యువజన నాయకులు ఎంగిలి రాకేష్, ఆశితోష్ , పసుపునూరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన వాంకిడి నూతన ఎస్సై ని కలిసిన మాలి సంక్షేమ సంఘం నాయకులు



వాంకిడి ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి )

వాంకిడి మండల నూతన ఎస్సైని, మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ వైస్ ఎంపీపీ సెండే రాజ్ కుమార్ మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సండే వాసు మరియు గ్రామ పటేల్ నాగోష్య మారుతి మాలి సంఘం ముఖ్య నాయకులు సెండే శ్రీకాంత్ మాలి సంఘం గ్రామ యూత్ అధ్యక్షులు సండే శ్యామ్ రావు చందు చిన్ను మహేష్ గరునుల మారుతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం

### డివైడర్ కు ద్విచక్ర వాహనం తగలడంతో ఇద్దరి తలలకు తీవ్ర గాయాలు

జైపూర్: ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)

ఎన్ హెచ్ 63వ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది,జైపూర్ మండలంలోని రసూల్ పల్లి బస్టాండు ఆవరణంలో ద్విచక్ర వాహనం డివైడర్ ను ఢీకొట్టడంతో ఇద్దరు గాయాల పాలయ్యారు,(ఏపీ 01 ఎస్9941) ద్విచక్ర వాహనంలో కిష్టంపేటకు చెందిన నస్పూరి తిరుపతి,బండారి రవి, అనే వ్యక్తులు మంచిర్యాల నుండి తన గ్రామం కిష్టంపేటకు వెళ్లే క్రమంలో రసూల్ పల్లి గ్రామంలో అదుపుతప్పి ద్విచక్ర వాహనం డివైడర్ కు తగలడంతో ఇద్దరు రోడ్డుపై పడ్డారు,వారికి తీవ్రంగా గాయాలు అయి తల నుండి రక్తం కారడంతో గమనించిన వాహనదారులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన చేరుకొని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,

# రానేవచ్చే..సరండి ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతర మహోత్సవం!



ఆసిఫాబాద్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)

రానేవచ్చే సరండి ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతర మహోత్సవం, గ్రామ శివారులోని బోడగుట్ట పై చరిత్ర కలిగిన ప్రతిష్ఠాత్మకంగా కొలువుదీరిన ఎల్లమ్మ తల్లి, గుట్ట కింద జాతర ప్రాంగణంలో ఎంతో వైభోత్సవంగా ప్రతి ఏటా లాగే కొనసాగనుంది. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం, సరండి గ్రామంలో జరిగే జాతర మహోత్సవం ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతర ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుతుందని, గ్రామస్తులు, స్థానికులు, భక్తులు తెలిపారు. ఈ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి రెండు రాష్ట్రాల నుంచి తెలంగాణ, మహారాష్ట్రల నుంచి భక్తకోటి జనులు మొక్కులు తీర్చుకొనేందుకు, మొక్కులు నెరవేరేందుకు. అతి పెద్ద సంఖ్యలో తండోపతండాలుగా ఎల్లమ్మ తల్లి దర్శనానికి భక్తులు పోటెత్తుతారు. అయితే ఆ జాతర మహోత్సవం రానే వచ్చిందని భక్త జనులు,సంబర పడి పోతున్నారు. సరండి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతర జోరుగా సాగనుంది. ప్రతిఏటా లాగే అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుతున్న, నిర్వహించే ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతర, ఈ ఏడాది ప్రతి ఏటా పోలాల అమావాస్య అయిన మరుసటి రోజు జరిగే సరండి ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతర అంగరంగ వైభవంగా కొనసాగనుంది.

## పూర్తిచేసుకున్న పశువుల షెడ్లను ప్రారంభించిన: ఎంపిడిఓ

ఆసిఫాబాద్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)



ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామంలో లబ్ధిదారులు, రైతులు పశువుల షెడ్లను పశువులకు ఉపయోగించు కోవాల ని, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ కోరారు. శుక్రవారం ఎంపిడిఓ సరండి గ్రామపంచాయతీలో పర్యటించారు. పలు పశువుల షెడ్లను పూర్తిచేసుకున్న లబ్ధిదారులయిన, కె.నారాయణ, సుధాకర్, విలాస్.పూర్తిచేసుకున్న లబ్ధిదారుల షెడ్లను కార్యదర్శి వెంకటేష్ తో కలిసి ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులతో పరిశీలించారు, సందర్శించారు. పూర్తయిన, పశువుల షెడ్లకు సకల సౌకర్యాలతో పశువులకు షెడ్లలో ఉండేలా ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారుల రైతుల పట్ల ఎంపిడిఓ హర్షం వ్యక్తం చేశారు. పూర్తిచేసుకున్న షెడ్లను పూజ చేసి, కొబ్బరికాయలు కొట్టి, అనంతరం రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు..పశువుల షెడ్లలో పశువులను కడుతూ.. దాన్ని పూర్తిస్థాయిలో శుభ్రపరచడంలో రైతులు భేష్ అని కొనియాడారు.పూర్తి చేసుకున్న పశువుల షెడ్లను లబ్ధిదార రైతులు పశువులకు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. షెడ్ల నిధులు స్పెషల్ ఆఫీసర్ అందుబాటులో లేన ఆగి ఉన్నట్లు అధికారులు తెలిపినట్లు షెడ్లను పూర్తిచేసుకున్న లబ్ధిదారులు పేర్కొన్నారు.

## మొబైల్ పోయింది,పదిహేను నిమిషాల్లోనే ఎక్స్ప్రెస్ లా బాధిత యువతికి ఇచ్చేసా...టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్

ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు 22

ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ టౌన్ పరిధిలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధిత యువతి నిర్మలా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.ఈ మేరకు టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్ ఎక్స్ప్రెస్ లా వెంటనే చర్యలు తీసుకొని,మొబైల్ ఫోన్ ఆన్ లో ఉండడం ద్వారా ఆ మొబైల్ ఫోన్‌ను కేవలం 15 నిమిషాల్లోనే ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆ మొబైల్‌ను బాధితురాలికి అప్పగించినట్లు పేర్కొన్నారు.పోలీస్ యంత్రాంగం ఈ విధంగా ప్రజలకు వెంటనే సహాయం అందించడం పట్ల బాధిత యువతి ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.



# వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు పీహెచ్‌సీ కి అందుబాటులో ఉండాలి!

## తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్: తిరుపతి



**ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు 22**

ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గిన్నెదరి పీహెచ్‌సీని ఆకస్మికంగా పరిశీలించి,సమస్యలు తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు పీహెచ్‌సీ కి అందుబాటులో, గ్రామంలోనే ఉండాలన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తాతో ఫోన్ ద్వారా అన్ని వసతులతో కూడిన క్వార్టర్స్ నిర్మించాలని కోరారు. గిరిజనుల ప్రాణరక్షణలో ప్రభుత్వ వైద్యసేవలు కీలక పాత్ర పోషిస్తాయని, ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేయడం ద్వారా మాత్రమే ఏజెన్సీ ప్రాంత ప్రజలు భద్రతతో జీవించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయ్ సెంటర్ జిల్లా మెడి కుర్సెంగా మోతిరామ్, తాను, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కమల, మహిళా గోండేశ్వరి జిల్లా ఉపాధ్యక్షురాలు రాయి సిడాం బుదాబాయి. తదితరులున్నారు.

# లక్కీడ్రా..లేదు లాటరీలు,బహుమతులు లేవు అంతా పైసా వసూల్:జాగ్రత్త

**లక్కీ డ్రా, లాటరీలు నిర్వహిస్తే!**

**గణేష్ నవరాత్రి ఉత్సవాలు**

**ఆసిఫాబాద్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)**

ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో రాబోయే గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా జిల్లాలో లక్కీ డ్రా, లాటరీలు, బహుమతి పథకాలు వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులపై. శాఖపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్. జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. లాటరీ విధానం, లక్కీ డ్రా వంటి కార్యకలాపాలు పూర్తిగా చట్ట విరుద్ధమని, వీటి ద్వారా అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్రమ లాటరీలు లేదా లక్కీ డ్రాలను నిర్వహించే నిర్వాహకులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, శాఖపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో లాటరీలు, లక్కీ డ్రా విధానంపై నిషేధం ఉందని, నిబంధనలను ఉల్లంఘించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే



వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని, అవసరమైతే పీడి యాక్ట్ నమోదు చేయబడుతుందని హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా లాటరీలు లేదా లక్కీ డ్రాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670551 కు తెలియజేయాలన్నారు.

# సౌండ్ చేయకు అనేదే ఇది'రోడ్ రోలర్ తో తొక్కేస్తాం!

**సైలెన్సర్లు మార్పిడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా చేస్తే**

**చట్టపరమైన చర్యలు: ఎఎస్పి**

**అధిక శబ్దం కలిగించే 50 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ రోడ్ రోలర్ తో ధ్వంసం**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు పాటించి జిల్లా పోలీసులకు సహకరించాలి**

**ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు 22**





గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే, సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న 50 వాహనాల సైలెన్సర్స్ లను ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల టోల్ ప్లాజా వద్ద, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ డివిజన్ ఏఎస్పి చిత్తరంజన్ ఆధ్వర్యంలో రోడ్ రోలర్ తో తొక్కించి, ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎఎస్పి మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని,శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి, ఆసిఫాబాద్ డివిజన్ వ్యాప్తంగా తనీఖీలు చేపట్టడం జరిగిందన్నారు. మాడిఫైడ్ సైలెన్సర్లను వాడితే ఆ వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్సును కూడా రద్దు చేయొచ్చు. ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్స్‌ను కొనసాగిస్తూనే ఉంటుందని, తెలిపారు. ఇలాంటి చర్యలు వలన శబ్ద కాలుష్యంతో పాటు రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా తగ్గుతుందన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహనాలను గమనిస్తే సమీప పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అధిక శబ్దాలు గల డీజే లకు అనుమతి లేదని, రాత్రి 10 గంటల తర్వాత ధ్వని కాలుష్యం ఏర్పరిచే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్, వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, జైనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజయ్, కెరమెరి ఎస్.ఐ మధుకర్, రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్, ఆసిఫాబాద్ ఎస్.ఐ ఉదయ్ కిరణ్.పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో పెట్రోల్ పంపులో భగ్గుమని మంటలు

**అగ్నిప్రమాదంతో పరుగో పరుగు**

**తృటిలో తప్పిన పెను ప్రమాదం!**

**ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు 22**

ఆసిఫాబాద్ జిల్లా లోని ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద గల పెట్రోల్ పంపులో భయానక అగ్ని మంటలు భగ్గుమన్నాయి..పెట్రోల్ పంపులో ఒక్కసారిగా సాయంత్రం సమయంలో తీవ్ర అగ్ని ప్రమాదం స్థంభవించింది. దీంతో అక్కడి చుట్టుప్రక్కల స్థానికంగా ఉన్న ప్రజానీకం ఖంగుతిన్నారు, బయన్దోళనలు గురయ్యారు. దగ్గరగా ఉన్నవారు.దూరానికి ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. పరుగులు తీసినట్లు తెలిసింది.. స్థానికుల కథనం ప్రకారం.. పెట్రోల్ పంపు స్టోర్ రూమ్, మేనేజర్ గదిలో ప్రమాదవశాత్తుగా అకస్మాత్తుగా భగభగ మంటలు చెలరేగాయని, తెలిపారు. దీంతో స్థానికులు వాహనదారులు, సిబ్బంది పరుగో పరుగో అంటూ ప్రాణభయంతో పరుగులు తీశామన్నారు.ప్రమాద ఘటన తెలుసుకుని, వెంటనే అగ్నిమాపక సిబ్బంది సకాలంలో ఘటన వద్దకు చేరడంతో పెను ప్రమాదం తప్పిందని, సమాచారం అందించారు. అగ్నిప్రమాదం సంభవించాడానికి, మరిన్ని పూర్తి వివరాలు తెలియారాలేదు, తెలియాల్సి ఉంది.



# ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీ మహిళ అభ్యర్థులకే ప్రధాన్యత ఇవ్వాలి

**కాసిపేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

2025 బి26 విద్యా సంవత్సరానికి మంచిర్యాల జిల్లాలో 44 పాఠశాల లో పూర్వ ప్రాథమిక తరగతిలో నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం జరిగిందో ఆ 44 పాఠశాలలలో తాత్కాలిక పద్ధతిన ఈ విద్యా సంవత్సరం చివరి వరకు పనిచేయడానికి ప్రతి పాఠశాలలకు ఒక ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఒక ఆయ పోస్టుల కు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందో ఆ ప్రకటనకు తుడుం దెబ్బ జిల్లా కమిటీ శుభ పరిణామంగా భావిస్తున్నామని ఏదైతే నలభై నాలుగు స్కూలు అనుమతించబడ్డాయో ఆ స్కూల్స్ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నట్లయితే ముందుగా ఎస్టీ మహిళ అభ్యర్థులకే ప్రాధాన్యత కల్పించాలని ఎస్టీ మహిళలను ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులను కల్పించాలని కోరుతూ తుడుం దెబ్బ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు ఏజెన్సీ ప్రాంతంలో 1996 అమలులో ఉంటుందని పిసా గ్రామసభ ద్వారానే నియమకాలు చేపట్టాలని కోరారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కాసిపేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

మండలంలోని కొండాపూర్ సబ్ స్టేషన్ లో 33/11 కేవీ పవర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు పనులు చేయడం జరుగుతుందని కాగా నేడు ఉదయం 10:00 గంటల నుండి 11:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు